నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

శనివారం 7 అక్టోబర్ 2023 | SATURDAY, OCTOBER 7, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES



కోరుట్ల: వంద పడకల ఏరియా దవాఖానను ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కలెక్టర్ యాస్మిన్‌బాషా, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

# సంజయ్ కల్వకుంట్లను ఆశీర్వదించండి

.. 2లో

- భారీ మెజార్టీతో గెలిపించండి • ఆర్తి కలిగిన నాయకుడు • చేతి నిండా పని.. జేబునిండా డబ్బు వదులకొని ప్రజాసేవకు వచ్చిన మంచి వ్యక్తి • దశాబ్ద కాలంలో జరిగిన ప్రగతిని పరిశీలించండి
- బీడీ కార్మికులను కడుపులో పెట్టుకొని కాపాడుతున్నది కేసీఆరే • కాంగ్రెస్ గెలిచేది లేదు.. బీజేపీ లేచేది లేదు..
- కాంగ్రెస్ రనౌట్.. బీజేపీ డకౌట్.. కేసీఆర్ సిక్సర్ • రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి హరీశ్‌రావు



కోరుట్ల: బహిరంగ సభకు హాజరైన ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి హరీశ్‌రావు



'చేతి నిండా పని.. జేబునిండా డబ్బు వదులకొని ప్రజాసేవ కోసం వచ్చిన మంచి వ్యక్తి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల. కోరుట్ల బీఆర్‌ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న ఆయనను ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించండి' అని నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు. అరవై ఏండ్ల పాటు ప్రజలను గోసపెట్టిన కాంగ్రెస్ నక్కజిత్తులతో ఓట్ల కోసం వస్తున్నదని, దశాబ్ద కాలంలో జరిగిన ప్రగతిని పరిశీలించి బీఆర్‌ఎస్‌కు మద్దతు పలుకాలని కోరారు. శుక్రవారం రూ.16.80 కోట్ల వ్యయంతో నిర్మించిన వంద పడకల కోరుట్ల ప్రభుత్వ దవాఖానను స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లతో కలిసి ప్రారంభించారు. అనంతరం కోరుట్ల మినీస్టేడియంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

- జగిత్యాల, అక్టోబర్ 6(నమస్తే తెలంగాణ)

## అభివృద్ధిని చూసి.. ఆశీర్వదించండి

తొమ్మిదేండ్లలో కోరుట్ల నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశాం. కోరుట్ల పట్టణంలో వంద పడకల దవాఖాన, కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ కేంద్రం, ప్రజలకు మరింత చేరువుగా పల్లె, బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసుకున్నాం. రూ.100 కోట్లతో కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో సుందరీకరణ పనులు చేపట్టాం. నాకు వయసు మీద పడడం వల్ల రాబోయే ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధి చూసి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నా బిడ్డ డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను ఆదరించి.. ఆశీర్వదించండి.

- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు



కోరుట్ల: మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, పక్కన బీఆర్‌ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల, వేదికపై ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

## అర్వింద్ సంస్కారంలేని మూర్ఖుడు

తండ్రి లాంటి సీఎం కేసీఆర్ ఆరోగ్యంపై ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్న నిజామాబాద్ ఎంపీ అర్వింద్ సంస్కారం లేని మూర్ఖుడు. ఇలాంటి మూర్ఖులకు ఓటు వేస్తే మనకు దరిద్రం వస్తుంది. గతంలో అదే అర్వింద్ తండ్రికి వైద్యం పరంగా నేను సహాయ పడ్డా. 2019లో మోసపోయి ఎంపీగా ఒక కుసంస్కారిని గెలిపించుకోవడం వల్ల దరిద్రం వచ్చింది. ధర్మాత్ముడైన కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ గడిచిన తొమ్మిదేండ్లలో దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచింది. ధర్మాత్ముడు పాలకుడైతే సుపరిపాలన కొనసాగుతుంది. రాబోయే ఎన్నికల్లో ఏమాత్రం పొరపాటు పడొద్దు. మంచిగా పాలించే బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించండి.

- బీఆర్‌ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

# అల్పాహారం.. ఆరోగ్య వరం

## ఉమ్మడి జిల్లాలో అట్టహాసంగా 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' ప్రారంభం

- పిల్లల చక్కని చదువుకు సరికొత్త కార్యక్రమం • గొల్లపల్లి మండలం చెందోళిలో కొప్పుల • మొగ్దుంపూర్‌లో ప్రారంభించిన మంత్రి గంగుల

చక్కని చదువు కోసం ఉదయాన్నే విద్యార్థుల కడుపు నింపాలన్న గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ తెచ్చిన 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభమైంది. కరీంనగర్ రూరల్ మండలం మొగ్దుంపూర్ జడ్పీ హైస్కూల్‌లో మంత్రి గంగుల కమలాకర్, గొల్లపల్లి మండలం చందోళి జడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌లో మంత్రి కొప్పుల ఈశ్వర్, మిగతా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, కలెక్టర్లు ప్రారంభించి, స్వయంగా విద్యార్థులకు వడ్డించారు. అనంతరం పిల్లలతో కలిసి అల్పాహారం ఆరగించారు.

- పెద్దపల్లి కమాన్/ మంథని రూరల్/ జ్యోతినగర్, అక్టోబర్ 6

.. 8లో



గొల్లపల్లి: చెందోళిలో విద్యార్థులకు అల్పాహారం వడ్డిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపీ వెంకటేశ్ నేతకాని

